క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల చేయూత



తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామ పంచాయతీకి హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.50వేల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్‌ను అందించి సోమవారం చేయూతనిచ్చారు. ఈసందర్భంగా ఎంపీఓ గౌస్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి ఇలాంటి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీలా, పూర్వ విద్యార్థులు సోమారపు ఐలయ్య, దేశగాని బిక్షపతి, వెంకన్న, రాములు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



మహబూబాబాద్: ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకులరాజు, కె.ఉపేందర్, వీఓఏల యూనియన్ జిల్లా కన్వీనర్ మానిక డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీఓఏలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్, రాజమౌళి, నాగన్న, కృష్ణవేణి, పురుషోత్తం, రోజా, వసంత, మంజుల, సరిత, హన్మంత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన మాజీ జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లంగి ప్రతాప్ రెడ్డి సోమవారం మాతృ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

బొడ్రాయి వేడుకలు



మరిపెడ రూరల్: మండలంలోని లచ్చతండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత అయిన బొడ్రాయితోపాటు భూలక్ష్మి, మహాలక్ష్మి, ముత్యాలమ్మ, మ్యారమ్మయాడి, పోతురాజులు ప్రతిష్ఠ మహోత్సవమును అత్యంత వైభవోపేతంగా వేద మంత్రోచ్చారణల మధ్య పండితులు అనంతపురం విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు. వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ గుగులోతు అరుణ, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, కాలం రవీందర్‌రెడ్డి, అంబరీష, అశోక్, సర్పంచులు బిక్కునాయక్, ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, బాబునాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కేసముద్రం: మండలంలోని సబ్‌స్టేషన్‌తండా జీపీలో సోమవారం దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సర్పంచ్ గుగులోతు వెంకన్న, ఎంపీటీసీ దారావత్ బాలునాయక్ హాజరై, పూజలు నిర్వహించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హైదరాబాదులోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయ ఏడీఏ (ఎక్స్ టెన్షన్) ఆర్.శివానంద్, సీడ్ సర్టిఫికేషన్ అధికారి వేణుమాధవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఏడీఏ లక్ష్మీనారాయణ, వ్యవసాయాధికారి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కురవి: విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మహబూబాబాద్ రూరల్ సీఐ బానోత్ రమేష్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో విత్తన డీలర్లతో అవగాహన సదస్సు ఏఓ మంజుఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు డీలర్లు రశీదులు ఇవ్వాలన్నారు. ప్రతీనెల 1వ తేదీ నుంచి ఐదో తేదీ వరకు ఫారం–డీ దగ్గర ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతీ షాపు ఎదుట బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కురవి ఎస్సై బి.రాము, ఏఈఓ మాలోత్ రమేష్, డీలర్లు రఘుపతి, రవి, వీరన్న, దామోదర్, ఉపేందర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను కురవి ఎస్సై బి.రాము సోమవారం తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఓ మంజుఖాన్, ఏఈఓలు పాల్గొన్నారు.

నెల్లికుదురు: నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై క్రాంతికిరణ్, ఏఓ నెలకుర్తి రవీందర్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువుల, విత్తన, పురుగుమందుల షాపులను సోమవారం పోలీస్‌శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు.



కేసముద్రం: విత్తన డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేష్



గూడూరు: తనిఖీ చేస్తున్న ఎస్సై, ఏఓ



మహబూబాబాద్ రూరల్: తనిఖీ చేస్తున్న అధికారులు



గార్ల: మాట్లాడుతున్న అధికారి రామారావు



నెల్లికుదురు: తనిఖీ చేస్తున్న అధికారులు

గార్ల: విత్తన దుకాణాల్లో డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే, సదరు దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు హెచ్చరించారు. గార్లలోని రైతువేదిక భవనంలో విత్తన డీలర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గార్లలోని పలు విత్తన దుకాణాలను ఆయనతో పాటు ఎస్సై బానోత్ వెంకన్న ఆకస్మిక తనిఖీ చేసి దుకాణంలో స్టాక్ రిజిస్టర్, విత్తనాల రశీదు బుక్స్‌ను పరిశీలించారు. సమావేశంలో ఏఈఓ మనోజ్‌కుమార్, రాజశేఖర్, డీలర్లు లింగాల ఉమేష్, మనోజ్ అగర్వాల్, నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ రూరల్ సీఐ రమేష్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు చెందిన విత్తన డీలర్లకు వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విత్తనాల సరఫరా, నకిలీ విత్తనాలను అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కేసముద్రంలోని పలు విత్తన దుకాణాలలో ఎస్సై తిరుపతి, ఏఓ వెంకన్న కలిసి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, తహసీల్దార్ సాంబశివుడు, జిల్లా డీలర్ అసోసియేషన్ కన్వీనర్ వోలం రమేష్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

గూడూరు: నకిలీ విత్తనాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్టపరమైన చర్యలతోపాటు వ్యవసాయశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.రాణాప్రతాప్, ఏఓ అల్లె రాకేష్ హెచ్చరించారు. మండలంలోని ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపులను సోమవారం వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా షాపులో విక్రయిస్తున్న విత్తనాలతోపాటు కంపెనీ వివరాలు, బిల్లులు, నిల్వ రిజిస్టర్, గోడౌన్‌లను తనిఖీ చేశారు.

కొత్తగూడ: నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని ఎస్సై నగేష్ సూచించారు. కొత్తగూడ, గంగారం మండలాల వ్యాపారులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తింపు లేని కంపెనీల విత్తనాల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో గంగారం ఎస్సై ఉపెందర్, ఏఓ ఉదయ్ ఉన్నారు.

బయ్యారం: నకిలీ విత్తనాలను అరికట్టడంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రమాదేవి, ఏఓ రాంజీ సోమవారం మండలంలోని కొత్తపేటలోని దివ్య విత్తనాల షాపులో తనిఖీ చేశారు.

'కంటి వెలుగు' ప్రారంభం

గార్ల: కంటివెలుగు కేంద్రాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ కుసిని బాబూరావులు కోరారు. సోమవారం మండలంలోని మద్దివంచ గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని వారు లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భీముడు, డాక్టర్లు తిరుపతి, గణేష్, హెచ్ఎస్ ఇస్మాయిల్ బేగ్, ఏఎన్ఎం లలిత, దివ్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

తొర్రూరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫాం పంటను సాగు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఆయిల్ ఫాం రైతు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఎంపీపీ తూర్పాటి అంజయ్య అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్‌రావుకు హైదరాబాద్‌లో సోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫాం కార్పొరేషన్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా ఆయిల్ ఫాం అధికారులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

తొర్రూరు: అకారణంగా ఆశాలపై దాడులు చేస్తున్న ఆస్పత్రి ఆరోగ్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సమ్మక్క అనే ఆశ కార్యకర్తపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం వైద్యాధికారులు మీరాజ్, జ్యోతిలతలకు వినతిపత్రం సమర్పించారు.

నియోజకవర్గంలో ప్రజారంజక పాలన

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

దంతాలపల్లి: నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచిస్తూ, నియోజకవర్గ ప్రజలకు ప్రజారంజక పాలన అందిస్తున్నానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలకేంద్రంతో పాటు రామవరం, తూర్పుతాండా గ్రామపంచాయితీలను సోమవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో నాబర్డ్ ఆర్థికసాయంతో రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పీడబ్ల్యూ రోడ్డు నుంచి గున్నెపల్లి చివారు పాండ్యాతండా వరకు రూ. కోటి 75లక్షలతో ఐటీడీఏ నిధుల నుంచి మంజూరైన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో మొదటి వార్డులో రూ.5లక్షలతో సీసీరోడ్డు, బేడ బుడిగ జంగాల కాలనీలో, బీసీ కాలనీలో రూ.10లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కొమ్ముల వంచ దుబ్బతండా నుంచి దంతాలపల్లిలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిని కలపడానికి గతంలో మంజూరు చేసిన నిధులు సరిపోక పోవడంతో మరో కోటి రూపాయలు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఉమా, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, రైతుసమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, రైతుసమితి జిల్లా మెంబర్ శ్రీనువాస్‌రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబోయిన కిశోర్, తదితరులు పాల్గొన్నారు.



గిడ్డంగి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సైడు కాల్వలు నిర్మించండి

మండలకేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవాల కోసం పర్యటిస్తున్న ఎమ్మెల్యేను వాహనాన్ని మొదటి వార్డు ప్రజలు అడ్డుకొని వాగ్వివాదానికి దిగారు. కాలనీలో సీసీ రోడ్లు సైడు కాల్వలు లేవని, వర్షకాలంలో బురదతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

గంగమ్మ జాతర

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఆకేరు వాగు సమీపంలోని గంగమ్మ ఆలయంలో మండల కేంద్రానికి చెందిన యాదవ కులస్తులు కనుల పండువగా గంగమ్మ జాతర పండుగను జరుపుకున్నారు. ఆదివారం రాత్రి గంపలు చెల్లింపు నుంచి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ముదిరాజ్‌ల ఆత్మబంధువు కేసీఆర్

తొర్రూరు: ముదిరాజ్ సామాజికవర్గ ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్‌లు అన్నారు. రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోమవారం పట్టణం నుంచి హైదరాబాద్‌కు ముదిరాజ్ మహాసభ నాయకులు తరలివెళ్లారు. నాయకులు పిట్టల ధనుంజయ్, సూరయ్య, దుండి వెంకటేశ్వర్లు, కొత్తూరు రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

25న సామాజిక తనిఖీ ప్రజావేదిక

మహబూబాబాద్ రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 25వ తేదీన ఉదయం 9.30 గంటలకు మహబూబాబాద్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి

మహబూబాబాద్: గొర్రెల పంపిణీలో నగదు బదిలీ అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. రెండో విడత నేటి వరకు ప్రారంభించలేదన్నారు. డీడీలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, మోహన్‌రావు, కుమార్, కట్టయ్య, మహేష్, మురళి, రాకేష్, రాము, వీరన్న, ఉమేష్, ఉప్పలయ్య, ముత్తయ్య, బీరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సంఘం నాయకులు

మద్యం బాటిళ్ల వాహనం బోల్తా



సంఘటన స్థలంలో పడి ఉన్న మద్యం బాటిళ్లు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రం శివారులోని జమాండ్లపల్లి రోడ్డులో మద్యం బాటిళ్ల పెట్టెలతో వస్తున్న మినీ డీసీఎం వాహనం బోల్తాపడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని బాలాజీ వైన్స్ షాపునకు వరంగల్ మద్యం డిపో నుంచి బీరు సీసాల సరుకు నాలుగు వందల పెట్టెలతో ఉన్న మినీ డీసీఎం వాహనం వెళ్తుంది. సదరు వాహనం జిల్లా కేంద్రం శివారులోని జమాండ్లపల్లి రోడ్డు వద్దకు రాగానే వాహనం వెనుక భాగంలో ఎడమ వైపున గల టైరు పగిలిపోయింది. పెద్ద శబ్దం వచ్చి వెంటనే ఒక్కసారిగా వాహనం బోల్తాకొట్టి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఈ ప్రమాదంలో వంద పెట్టెల్లో గల బీరు సీసాలు పగిలిపోయాయి. అదే విధంగా అవాహనంలో ఉన్న డ్రైవర్, హమాలీకి స్వల్పగాయాలు అయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. రెండు టాటా ఎస్ ట్రాలీ వాహనాలు తెప్పించి ప్రమాదం జరిగిన వాహనంలోని మద్యం బాటిళ్ల పెట్టెలను అక్కడి నుంచి షాపునకు తీసుకెళ్లారు.

ఊరంతా పెంటకుప్పలు.. మురుగు నీరే

- దుర్వాసన వెదజల్లుతున్న వైనం..
- ఇబ్బందులు పడుతున్న గిరిజనులు
- పట్టించుకోని అధికారులు

మరిపెడ రూరల్: పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం కల్పించి ప్రజలకు అందించాలని తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతిపథకం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తుంది. కానీ కొన్ని మూరుమూల గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. మరిపెడ మండలం బోట్యతండా గ్రామ పంచాయతీ నూతనంగా ఏర్పాటు అయింది. ఇక్కడ మొదటిసారి ఎన్నికైన సర్పంచ్ స్థానికంగా ఉండకపోవడంతో గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో గ్రామంలోని పురవీధుల్లో పెంటకుప్పలు తెప్పలుగా పేరుకపోయి ఉన్నాయి. ప్రధాన వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తు ఉండంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఊరంతా పెంటకుప్పలు, మురుగునీరుతో గిరిజన ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమలు స్వైరవిహారం చేస్తూ కంటి మీదు కునుకులేకుండా చేస్తున్నాయని తండవాసులు వాపోతున్నారు. ఇక్కడి ప్రజలు విన్నవించినప్పటికి ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని గిరిజన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పరిశుభ్రతపై దృష్టి సారించేలు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



బోట్యతండా పాఠశాల ఆవరణంలో పేరుకపోయిన పెంటకుప్పలు



ప్రధాన రహదారిలో ప్రవహిస్తున్న మురుగునీరు

కంకర పరిచి వదిలేశారు..

మరిపెడ: కంకర పోసి నెలరోజులు గడిచినా రోడ్డు నిర్మించకపోవడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనచోదకులు, పాదాచారులు నరకయాతన పడుతున్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కూన్యతండా నుంచి మాకుల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు నూతనంగా నిర్మించే రోడ్డు కోసం సదరు కాంట్రాక్టర్ నెల రోజుల క్రితం కంకర పరిచి వదిలేశాడు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు, రహదారి గుండా వెళ్లే వాహన చోదకులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు అర కిలోమీటరు దూరం ఉన్న ఈ రహదారిపై నిత్యం వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి, అంతే కాకుండా కంకర రోడ్డుపై వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని పలువురు వాహన చోదకులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే పనులు పూర్తయ్యేలా చూడాలని ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు.



కంకర పరిచి వదిలేసిన రోడ్డు

చర్య తీసుకోవాలి

దంతాలపల్లి: మండలం గున్నెపల్లి గ్రామంలో చనిపోయిన వారి ఆసరా పింఛన్లు కాజేసిన ఆ గ్రామా తపాల ఉద్యోగి కస్తురి ముఖేష్, ఇన్‌చార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీకాంత్‌పై చర్య తీసుకోవాలని అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ సోమవారం తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

ఖానాపురం : గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలకు సోమవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుమణవాణి, జేపీఎస్ బాలు పాల్గొన్నారు.

జీవవైవిధ్య రక్షణ అందరి బాధ్యత

నర్సంపేట: సమాజంలోని ప్రతి ఒక్కరూ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బయోవర్సిటీ కమిటీ, నర్సంపేటలోని స్వచ్ఛంద సంస్థల సమాఖ్యల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాయ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కోట డేవిడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

గార్ల: మండలంలోని మద్దివంచ గ్రామం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కాలనీ వాసులు బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో బోరు సైతం చెడిపోయి నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వరూప, మరియమ్మ, సుమలత, ఎల్లమ్మ, ఉషా, గౌతమి, రాంబాబు, శ్రీనివాస్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

జీపీ బావిని స్వాధీనం చేసుకోవాలి



కురవి: మండలంలోని రాజోలు గ్రామంలో నాగుల చెరువులో ఆక్రమణకు గురైన గ్రామ పంచాయతీ బావిని స్వాధీనం చేసుకోవాలని సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రెండు పార్టీల నాయకులు జీపీ కార్యదర్శి సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు ఎస్‌కె.మల్సూర్, నాళం వెంకన్న, బందెల సంజీవరెడ్డి, కుర్మ దామోదర్ మాట్లాడుతూ.. గ్రామానికి కావాల్సిన తాగునీటి అవసరాలను తీర్చేందుకు చెరువులో బావిని నిర్మించారన్నారు. అట్టి బావిని కొందరు అధికార పార్టీ నాయకుల అనుచరులు ఆక్రమణకు పాల్పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, అబ్బయ్య, రమేష్, వెంకన్న, మల్లారెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

బావిలో పడి మహిళ మృతి

నెల్లికుదురు: ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని మధనతుర్తి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన పయ్యావుల పద్మ (45) మూడేళ్లుగా మతిస్థిమితం తప్పిందన్నారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేదన్నారు. ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. గ్రామ శివారులో వ్యవసాయ పొలాల్లో వెతుకగా గ్రామానికి చెందిన పణికర వీరయ్య వ్యవసాయ బావిలో పద్మ శవమై తెలి కనిపించినట్లు తెలిపారు. మృతురాలు కుమారుడు పయ్యావుల మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవ పంచనామ నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న కూలీ..

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఆదివారం కూలీని లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన బానోత్ లింగానాయక్ (35) వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందాడని టౌన్ సీఐ వై.సతీష్ సోమవారం తెలిపారు. మృతుడి భార్య దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై విజయరాం కుమార్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం లింగానాయక్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారన్నారు. మృతుడికి భార్య, ఉమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె..

మరిపెడ రూరల్: విద్యుదాఘాతంతో సూడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కథనం ప్రకారం.. తండాకు చెందిన భూక్య అను సూర్య–పాపలకు చెందిన సూడి గేదె గడ్డి మేయడానికి తండా శివారుకు వెళ్లింది. శనివారం రాత్రి వీచిన గాలివాన బీభత్సానికి అక్కడ స్తంభాల మధ్య విద్యుత్ తీగ తెగి పడి ఉంది. ఈక్రమంలో గడ్డి మేస్తున్న గేదె విద్యుత్ తీగకు తగిలిషాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధితురాలు అనుసూర్య బోరున విలపించింది.

